# యాదృచ్ఛికం...

ఎస్. పద్మావతి

కాజీపేట రైల్వే స్టేషన్లో ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం మీద రైలు ఆగింది. దిగేవాళ్లని దిగనివ్వకుండా జనం తోసుకుంటూ ఎక్కుతున్నారు. కాఫీలు, టీలు, టిఫిన్లు, పళ్లు,పుస్తకాలు అమ్మేవాళ్ల కేకలతో అంతా గందరగోళంగా వుంది. ఇంకో పక్క బిచ్చగాళ్ల బెడద సరేసరి. రైల్లో కూర్చున్న ఒక పెద్దాయన పక్కాయనతో ''ఎక్కడ్నించి పుట్టుకొస్తున్నారు ఇంత మంది జనం? ఎక్కడ చూసినా కిటకిటలాడుతూనే వున్నాయి. ధరలాకాశాన్ని అంటుతున్నా బట్టలషాపులు, బంగారం షాపులు, సినిమా హాళ్లు, హోటళ్లు, రైల్వే స్టేషన్లు అన్నీ రద్దీగానే వుంటున్నాయి. చివరకి విమానాశ్రయాలు కూడా ఈ మధ్య రైలు స్టేషన్లలాగా రద్దీగా వుంటున్నాయి. ఇది ఇలాగే సాగితే చివరకి మనిషి నిలబడడానికి కూడా భూమి మీద చోటు దొరకదండి బాబూ'' అని అన్నాడు.

పక్కాయన వేదాంతిలా శుష్కహాసం చేసి వూరుకున్నాడు. గార్డు విజిల్ వేశాడు. రైలు కదిలింది. ఎక్కడ వాళ్లక్కడ సర్దుకుని కూర్చున్నారు. కాజీపేట స్టేషన్లో గేటు దగ్గర టిక్కెటు కలెక్టరు టిక్కెట్లు తీసుకొని ప్రయాణీకుల్ని బయటకి పంపిస్తున్నాడు. ఇంతలో ఒక పదహేడేళ్ల కుర్రాడ్ని తరుముకుంటూ ఒక పెద్దాయన వచ్చాడు.

''ఏమయింది సార్?'' టిక్కెట్ కలెక్టరు అడిగాడు. ఆ కుర్రాడు చూడడానికి మంచి కుటుంబం నుంచి వచ్చినవాడిలా వున్నాడు. ఈ పెద్ద మనిషి అతడిని ఎందుకు తరుముకొస్తున్నాడో అర్థం కాలేదు.

మళ్లీ రెట్టించి 'ఏమైంది సర్' అని అడిగాడు.

''ఈ అబ్బాయి వేసుకున్న చెప్పులు నావి. కావాలంటే వాటి మీద లేబుల్ చూడండి. అవి కొత్తవి. ప్రయాణం కోసం అని నేను కొనుక్కున్నాను'' అని అన్నాడు.

టిక్కెట్టు కలెక్టరు ఆ కుర్రాడ్ని 'బాబూ ఆ పెద్దాయన చెప్పులు నువ్వు తీశావా?' అని అడిగాడు.

''నేను తియ్యలేదు ఇవి నావే'' అని అన్నాడా కుర్రాడు.

''అయితే ఆ చెప్పులు ఏ కంపెనీవో చెప్పు'' అన్నాడు టిక్కెట్టు కలెక్టరు.

దాంతో ఖంగుతిన్నాడా కుర్రాడు.

''మర్యాదగా నీ చెప్పులు ఆ పెద్దమనిషికి ఇచ్చేయ్. ఇంతలో టిక్కెట్ కలెక్టర్ దృష్టి కుర్రాడి చేతిలో వున్న సూట్‌కేస్ మీద పడింది.

''ఈ సూట్‌కేస్ నీదేనా? ఇంకెవరిదైనానా?'' అని అడిగాడు.

ఎదురు చూడని ప్రశ్నకి ఆ కుర్రాడు తడబడ్డాడు. అతని మొహంలో భయం స్పష్టంగా కనపడింది. దాంతో టిక్కెట్టు కలెక్టర్ ఇదేదో అనుమానించవలసిన కేసే అన్న నిర్ణయానికి వచ్చాడు. స్టేషన్‌లో డ్యూటీలో వున్న పోలీసు ఇన్‌స్పెక్టర్‌కి ఆ కుర్రాడ్ని అప్పగించాడు.

కుర్రాడ్ని చూసి ఇన్‌స్పెక్టర్ 'అమాయకంగా వున్నాడే ఈ కుర్రాడు, ఈ సూట్‌కేస్ దొంగిలించి వుంటాడా? పైగా వేషం, భాష కూడా డీసెంట్‌గా



కథ

వున్నాయి' అని అనుకొని,

''బాబూ నీ పేరేంటి? నీ పేరెంట్స్ ఎక్కడుంటారు?'' అని అడిగాడు.

''నా పేరు సుధీ అండి. మాది ఈ రాష్ట్రం కాదు. బీహార్ నుంచి వచ్చాను'' అన్నాడు.

''మరి నీకు తెలుగు ఇంత బాగా ఎలా వచ్చింది?''

''మా పక్కన తెలుగువాళ్లున్నారు. వాళ్లబ్బాయి, నేను మంచి స్నేహితులం. అతని దగ్గర తెలుగు బాగా నేర్చుకున్నాను.''

''మీ ఫాదరు ఏం చేస్తారు?''

''బిజినెస్''

''ఐతే నువ్వు చేసిన పని బాగుందా?''

''సార్! క్షమించి నన్ను వదిలెయ్యండి. పొరపాటైపోయింది. ఎప్పుడూ ఇలాంటి పని చెయ్యను.''

ఇంతలో ఒక మధ్య వయస్సు ఆయన ఇన్‌స్పెక్టరు దగ్గరకి వచ్చి నిలబడ్డాడు.

''ఏమిటి సార్?'' అని అడిగాడు ఇన్‌స్పెక్టర్.

''నా సూట్‌కేసు పోయింది. కంప్లయింట్ ఇవ్వడానికి వచ్చాను. నా పేరు గోవర్ధనరావు. నేను వైజాగ్ నుంచి హైదరాబాద్‌కి ప్రయాణం చేస్తున్నాను.''

''అయితే ఆ వివరాలు చెప్పండి'' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

''వైజాగ్ నుంచి వస్తూ విజయవాడ స్టేషన్‌లో కాఫీ తాగడానికి దిగాను.''





# హిట్లర్ కామెడీ!

ప్రపంచాన్ని గడ గడలాడించిన జర్మన్ నియంత హిట్లర్‌కూ హాస్య చతురత ఉందా? ఉందనే చెప్తోంది ఇటీవల ఆయన జీవితం ఆధారంగా విడుదలైన ఓ పుస్తకం. హిట్లర్ 1945లో ఆత్మహత్య చేసుకుని చనిపోబోయే ముందు కొంత కాలం బెర్లిన్‌లో ఒక రహస్య బంకర్‌లో తలదాచుకున్నాడు. ఆ బంకర్‌లో టెలిఫోన్ ఆపరేటర్‌గా పని చేసిన రోకస్ మిక్‌కు ఇప్పుడు తొంభైయ్యేళ్ళు. ఆయన తన పాత జ్ఞాపకాలను అక్షరబద్ధం చేసి 'ద లాస్ట్ విట్నెస్' (చివరి సాక్షి) అనే పుస్తకంగా ప్రచురించారు. హిట్లర్ చివరి రోజులపై వెలువడుతోన్న ఈ పుస్తకంపై అంతటా ఆసక్తి నెలకొని ఉంది. ఈ పుస్తకంలో హిట్లర్ నిరంకుశ నియంతగా కాక హాస్య చతురత గల వ్యక్తిగా కనిపిస్తాడు. అయితే ఆయన జోకులు ఎప్పుడూ తన అనుచరులను ఎగతాళి చేసేవిగానే ఉండేవట. పైగా ఆయన ఇలాంటివి ఓ రెండు మూడు జోకులనే పదే పదే తిప్పి తిప్పి వినిపించే వాడట. దాంతో అవి హిట్లర్‌కు తప్ప ఎవ్వరికీ నవ్వు తెప్పించకపోయినా అతని నిరంకుశత్వం గురించి తెలిసిన అనుచరులు ఏడవలేక నవ్వే వారట! ఈ పుస్తకం బ్రిటన్‌లో ఈ సంవత్సరాంతంలో విడుదల అవుతుంది.

"విజయవాడలో మీ సూట్‌కేస్ చూసుకున్నారా?" అని అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"లేదు. చూసుకోలేదు. అనుమానం రాలేదు" అని అన్నాడు గోవర్ధన్.

"మరెప్పుడు చూసుకున్నారు?"

"హైదరాబాద్ చేరుకున్నాక చూసుకున్నాను. పెట్టె కనపడలేదు."

"తరువాత?" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"అక్కడ స్టేషన్‌లో ఫిర్యాదు చేయబోతే... ఈ ఫిర్యాదు ఇక్కడ తీసుకోము. విజయవాడలోనే ఇవ్వాలి మీరు. మీ పెట్టె అక్కడే పోయివుంటుంది అన్నారు. సరే కదా అని మళ్లీ టిక్కెట్టు కొనుక్కొని విజయవాడ బయల్దేరాను."

"విజయవాడ వెళ్లాలనుకొని కాజీపేటలో ఎందుకు దిగారు?"

అదే విచిత్రం. హైదరాబాద్‌నుంచి బయల్దేరి వస్తూంటే తోటి ప్యాసింజరు ఒకాయన 'ఏమిటి? మీ మొహంలో ఆదుర్దా కనపిస్తోంది' అని అడిగాడు.

"నేను వైజాగ్ నంచి వస్తోంటే నా సూట్‌కేస్ పోయింది. అది విజయవాడలో పోయి వుంటుంది అని హైదరాబాద్ పోలీసులు చెప్పడంతో ఇప్పుడు విజయవాడ వెడుతున్నాను. ఆ సూట్‌కేస్ దొరుకుతుందో లేదో?"

"అది సరే అనుకోండి. కాజీపేటలో కూడా కంప్లయింట్ ఇస్తే బాగుంటుందేమో?"

"ఇక్కడెందుకండి? నేను కాఫీ కోసం దిగింది విజయవాడలో కదా! అక్కడే పోయి వుంటుంది."

ఇంతలో కంపార్టుమెంట్ కిటికీ పక్క నుంచి ఒక రైల్వే పోలీసు వెళ్లడం నేను గమనించాను. పోనీ ఇంకా వ్యవధి వుంది కాబట్టి రైల్వే పోలీసు స్టేషన్‌లో కూడా కంప్లయింట్ చేస్తే బాగుంటుందేమో అని అనిపించింది నాకు.

"సర్, పోలీస్ స్టేషన్ ఎంత దూరం వుంది?" అని అడిగాను.

"ఎందుకు సార్?"

"నా సూట్‌కేస్ పోయింది. ఆ విషయం కంప్లయింట్ చేద్దామని."

"సూట్‌కేసా, సార్? ఆ విషయం స్టేషన్లో అందరూ మాట్లాడుకుంటున్నారు."

ఆ మాట వినగానే నాలో రేఖా మాత్రంగా ఆశ కనిపించింది. వెంటనే నా పక్క ప్రయాణీకుడికి థాంక్స్ చెప్పి దిగాను.

"ఐతే ఈ సూట్‌కేస్ మీదేనా?" అని అడిగాడు ఇన్‌స్పెక్టర్.

వెంటనే ఆ సూట్‌కేస్‌ను గుర్తుపట్టి 'ఇది నాదే సార్'అని అన్నాడు గోవర్ధన్.

"ఆ పెట్టెలో ఏ ఏ వస్తువులున్నాయో చెప్పండి."

"నేను ఈ మధ్యే మా కంపెనీ పని మీద జపాన్ వెళ్లాను. వచ్చేటప్పుడు మూవీ కెమేరా తీసుకొని వచ్చాను. పిల్లల కోసం ఎలక్ట్రానిక్ టాయిస్ కొన్నాను. కొన్ని డ్రస్సులు వున్నాయి పిల్లలవి."

"మరి జపాన్ నుంచి డైరక్టుగా హైదరాబాద్ వెళ్లకుండా వైజాగ్ ఎందుకెళ్లారు?"

"కంపెనీ పని మీద ముందు వైజాగ్ మా బ్రాంచి ఆఫీసుకి వెళ్లి, హెడ్డాఫీసుకి వస్తున్నా. ఇంకా అందులో పార్కర్ పెన్ సెట్టు కూడా వుంది. దాన్ని జపాన్‌లో కంపెనీ వాళ్లు నాకు బహుమతిగా ఇచ్చారు."

"ఓకే, దీన్ని బట్టి ఈ సూట్‌కేస్ మీదేనని నమ్ముతున్నాను. మీరు పదిగంటల లోపు వచ్చి వుంటే మీకు వెంటనే దాన్ని అప్పగించే వాడిని. కాని పొద్దున్న కోర్టు తెరిచాక ఆ కేసుని కోర్టుకి సబ్మిట్ చేశాము. మీ సూట్‌కేస్ కోర్టు ద్వారా తీసుకోవలసిందే."

"థాంక్యూ సార్! అది సరే కానీ, ఇంకా నా సందేహం తీరలేదు. అంత డీసెంట్‌గా కనిపిస్తున్న అబ్బాయి ఈ దొంగతనం ఎందుకు చేసినట్లు?"

"ఏం చెప్పమంటారు? ఇవ్వాళా, రేపు పిల్లల సంగతి. ఈ అబ్బాయి బీహార్ నుంచి వచ్చాడుట. తండ్రి పెద్ద నగల వ్యాపారి. తండ్రికి పిల్లాడిని బాగా చదివించాలనే కోరిక. ఈ పిల్లాడికేమో చదువు మీద బొత్తిగా శ్రద్ధ లేదు. కట్టుబట్టలతో చెప్పులు కూడా వేసుకోకుండా ఇంట్లోంచి పారిపోయి వచ్చాట్ట."

"ఆ విషయం ఆ అబ్బాయి తండ్రికి డైరక్టుగా చెప్పచ్చు కదా" అన్నాడు గోవర్ధన్.

"ఈ రోజుల్లో పిల్లల మనస్తత్వం చాలా విచిత్రంగా వుంటోంది. పెద్దవాళ్లు చెప్పేది వాళ్లకి నచ్చదు. వాళ్లకు కావలసింది ఏమిటో పెద్దవాళ్లకి స్పష్టంగా చెప్పరు. అందుకని ఇలా ఇంట్లోంచి పారిపోవడం, జీవితంలో ఒక లక్ష్యం లేకపోవడం. అలాంటి వాడే ఈ కుర్రాడు. కాళ్లకి చెప్పులు కూడా లేకపోవడంతో ముందు చెప్పులు కొట్టేశాడు. తరువాత డబ్బు కోసం మీ సూట్‌కేస్. ఇంకో విషయం కూడా అన్నాడు. చదువుకొని ఉద్యోగాలు చేసే కన్నా వ్యాపారం చేసి బాగా సంపాదించవచ్చని అతని అభిప్రాయం. ఈ రోజుల్లో డబ్బు సంపాదించడానికి షార్ట్‌కట్ కావాలని అందరూ ఎగబడుతున్నారు. అందులో యువకుల మరీను."

"ఈ కాలం పిల్లల పోకడ చాలా చిత్రంగా వుంది" అన్నాడు గోవర్ధన్.

"మీ సూట్‌కేస్ దొరకడం మరీ విచిత్రంగా వుంది." అన్నాడు ఇన్‌స్పెక్టర్.

అదే సార్! విజయవాడకని టిక్కెట్టు కొనుక్కొని ప్రయాణం చేస్తుంటే ఈ బోగీ దగ్గర మీ పోలీసు కానిస్టేబుల్ కనపడడం, సూట్‌కేస్ గురించి ప్రస్తావించడం, నేనిక్కడ దిగడం అంతా యదృచ్ఛికం.

"మీరు చాలా అదృష్టవంతులు" అని ఇన్‌స్పెక్టర్ అభినందించాడు.,,,,,,

★